నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

పీడీఎస్‌బియ్యం పట్టివేత


బియ్యం పట్టుకున్న అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి

వివిధ ప్రాంతాల్లో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచారనే సమాచారం మంగళవారం రాత్రి కామారెడ్డిలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టగా.. 23 కింటల్లా పిడిఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నట్టు పట్టణ ఎస్‌హెచ్ఓ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని జేపీఎన్ రోడ్డు, కిష్టమ్మ గుడి, రాజీవ్‌నగర్ కాలనీల్లో ముగ్గురు వ్యక్తులు కొడిపాక శ్రీనివాస్, మహమ్మద్ అజీజ్, రేవూరి ప్రభాకర్ అనే వ్యక్తులు అక్రమంగా పిడిఎస్ రైస్ ను నిలువ ఉంచిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. బుధవారం ఉదయం సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించి మొత్తం 23 కింటల్లా పిడిఎస్ రైసును స్వాధీనం చేసుకున్నారు.

వలస జీవుల తిరుగు ప్రయాణం

స్వగ్రామాలకు తరలుతున్న చెరుకు నరికే కార్మికులు



నవతెలంగాణ-లింగంపేట్

పొట్టకూటి కోసం ఇల్లు, ఆకలి, చెట్టు చేను వదిలి గత రెండు నెలల క్రితం దూర ప్రాంతాల నుంచి వచ్చిన వలస జీవులు తిరుగుప్రయాణం అయ్యారు. కామారెడ్డి జిల్లా లోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామ సమీపంలో గల గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ వారి ఒప్పందం మేరకు చెరుకు నరికేందుకు నారాయణ్‌ఖేడ్, జహీరాబాద్, కర్నాటక రాష్ట్రంలోని పలు గ్రామాల నుంచి వలస కార్మికులు నవంబర్ నెలలో కామారెడ్డికి వస్తుంటారు.

వివరాలు మెయిన్‌లో..

మత్తులో మైనర్

- గ్రామాలకు నేరుగా సరఫరా అవుతున్న గంజాయి
- శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలే అడ్డా
- ఓసీబీ పేపర్‌లో నింపుతూ సిగరేట్‌లాగా గుప్పగా పీల్చుతున్న వైనం
- ఉపాధి లేక గంజాయి మత్తులో యువత చిత్తు





నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

గతంలో సిగరేట్ మద్యం సేవించడం ఫ్యాషన్‌గా ఫీల్ అయ్యే వాళ్లు ఇప్పుడు ఆ రెండింటినీ దాటి గంజాయికి అలవాటు పడుతున్నారు. ఎక్కువగా ఇంటర్ డిగ్రీ విద్యార్థులే కాకుండా గ్రామంలో ఖాళీగా ఉండే యువకులు గంజాయి మత్తులో మునిగి తేలుతున్నారు. దీంతో గంజాయి దందా జోరుగా సాగుతోంది. గంజాయికి అలవాటు పడిన యువకులకు నిత్యం సరఫరా చేసేందుకు కొందరు ముఠాగా ఏర్పడి యథేచ్ఛగా దందా చేపడుతున్నారు. నిషేధిత గంజాయిని అరికట్టాల్సిన పోలీసులు ప్రత్యేక దృష్టి సారించ లేకపోవడంతో మండలంలో మరియు పరిసర ప్రాంతాల్లో చాపకింద నీరులా సాగుతోందని ఆరోపణలు ఉన్నాయి. గంజాయి వాడుతున్న వారిలో అత్యధికంగా మైనర్లు ఉన్నట్టు తెలుస్తుంది. అయితే పలువురి యువతకు ఉపాధి లేక ఖాళీగా ఉంటూ ఇలాంటి వ్యసనాల భారిన పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామ శివారుల్లో నిర్మానుష్య ప్రదేశాల్లో గంజాయి తాగడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నట్టు సమాచారం. ప్రతిరోజు సాయంత్రం రాత్రివేళల్లో గంజాయి సేవించడానికి సమయం కేటాయిం చుకుంటూ పలువురు యువత మత్తులో మునిగి తేలుతున్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలోనే కాకుండా ఆయా గ్రామాల్లో వందలాదిమంది యువకులు నిత్యం గంజాయి చేయిస్తున్నట్టు తెలుస్తోంది.

ఓసిబి పేపర్లకు డిమాండ్

సాధారణంగా సిగరెట్‌లో నింపుకొని ఓసిబి పేపర్‌లో గంజాయి పెట్టి కాలుస్తున్నారు. గంజాయిని చేతిలో వేసుకొని నలిపిన తర్వాత దానిని ఓసిబి పేపర్లో చుట్టి సిగరెట్టు తరహా కాలుస్తున్నారు. మామూలుగా కాగితం మంట అంటుకుంటే వేగంగా గాలి పోతుంది. ఈఓసిబి పేపర్ ప్రత్యేకమైన కాగితం కావడంతో గంజాయి నింపి నప్పుడు సిగరెట్టు తరహాలో ఆరిపోకుండా వెలుగుతుంది

మత్తులో మైనర్లు

పలువురు మైనర్‌లు సైతం గంజాయి బారిన పడ్డారు. గంజాయి నింపిన సిగరెట్టు వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తుంది. మద్యంతో పాటు మత్తు పదార్థాలు ఆకర్షితులై తమ ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మత్తుకు అలవాటు పడిన వారు అడ్డదారుల్లో వెళ్తున్నారు.

చాపకింద నీరులా

మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో చాపకింద నీరులా గంజాయి దందా విస్తరిస్తుంది. యువతను టార్గెట్ చేసుకుని పలువురు యదేచ్ఛగా గంజాయి విక్రయాలు సాగిస్తున్నారు. గంజాయి మత్తులో ఉంటున్న యువత గొడవలకు తెగపడుతూ రాత్రి వేళల్లో విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్నారు. 50 గ్రాముల నుండి 100 గ్రాముల ప్యాకెట్స్ గా మార్చి 100 నుండి వెయ్యి రూపాయల వరకు ఒక్క ప్యాకెట్ విక్రయిస్తున్నారు. పెద్ద కొడప్గల్ పరిసర ప్రాంతాల నుండి గంజాయిని విక్రయిస్తున్నట్టు సమాచారం.

పట్టించుకోని పోలీసులు ఎక్సైజ్ శాఖ

నిషేధిత గంజాయి విక్రయాలపై పోలీసులు దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గంజాయి విక్రయ దారులు పట్టుబడిన సంఘటనలు ఎక్కడ కూడా లేవు. కానీ ఎక్కడినుంచి గంజాయి సరఫరా అవుతుంది..? ఏ విధంగా సరఫరా అవుతుంది అనే విషయంపై పోలీసులు దృష్టి సాధించలేరని తెలుస్తుంది. శివారు ప్రాంతాల్లో నిఘా పెట్టి గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకొని.. ఈ దందాకు అడ్డుకట్ట వేయాలని మండల వాసులు కోరుతున్నారు.

నట్టేట ముంచిన నకిలీ విత్తనాలు

- ఎండిపోతున్న మొక్కజొన్న పంట.. రైతుల ఆవేదన




పంటను చూపుతున్న రైతులు

నవతెలంగాణ-బిచ్కుంద

మొక్కజొన్న రైతులను నకిలీ విత్తనాలు నట్టేట ముంచాయి. పంట చేతికొచ్చే దశలో ఎర్రగా మారి ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నకిలీ విత్తనాలతో తాము తీవ్రంగా నష్టపోయామని, అధికారులు స్పందించి సదరు కంపెనీలపై, విత్తనాలు విక్రయించిన వ్యాపా రులపై చర్యలు తీసుకొని తమకు నష్టపరిహారం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మొక్కజొన్న ఆహార పంట గానే కాక దాణ రూపంలో పశువులకు ఆహార ధాన్యంగా వివిధ పరిశ్రమంలో ముడి సరుకుగాను పేలాల తయారీకీ మొక్కజొన్న తీపి కండెలకు ఎక్కువ డిమాండ్ ఉండడంతో మొక్కజొన్న పంటను రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో పండించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు విత్తనాల కంపెనీ వారు నకిలీ విత్తనాలు అందజేయడంతో విత్తనాలు తీసుకెళ్లి సాగు చేసిన రైతులు చేతికొచ్చిన పంట ఎర్రగా మారి ఎండిపోతుండడంతో సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

పెద్దకొడప్‌గల్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామంలోని రైతులు గత రెండు నెలల క్రితం విత్తనాల దుకాణం నుండి గంగా కావేరి జీకే 3155 రకానికి చెందిన విత్తనాలు కొనుగోలు చేసి 50 ఎకరాల పైనే సాగు చేశారు. ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట రెండు నెలల తర్వాత కంకులు పాల దశకు చేరుకోగానే కంకులు పూర్తిగా ఎరుపు రంగులోకి వచ్చి ఎండిపోయాయి. 50 ఎకరాల పైనే సాగుచేసిన మొక్కజొన్న పంట పూర్తిగా ఎరుపు రంగులోకి వచ్చి ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మాల్ తుమ్మెద ఏరువాక కేంద్రం డిఓటి సెంటర్ సైంటిస్టులు అనిల్ రెడ్డి, రేవన్ ఎండిపోయిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటలు చేతికి వచ్చే సమయంలో ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని సీడ్ కంపెనీ వాళ్ళ వద్ద తమకు నష్టపరహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- పారిశుభ్ర వారోత్సవాలు ప్రారంభించిన కలెక్టర్


పారిశుధ్య పనుల్లో భాగంగా పిచ్చిమొక్కలు తొలగిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-దోమకొండ

గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రత గా ఉంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం పరిశుభ్రత ఉంచడం కోసం ప్రభుత్వం నేటి నుంచి 14వ తేదీ వరకు వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాల ద్వారా గ్రామాలలో శానిటేషన్ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా చెత్తను బయట వేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జరిమాన విధించాలని, గ్రామాలలో ప్రతి రోజు డ్రైనేజీ లు, రోడ్డు లు పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీఓ స్పెషల్ ఆఫీసర్ చిన్నారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాసరావు డి ఎల్ పి ఓ సాయి బాబా, జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ ఎంపీపీ కానుగంటి శారద, ఎంపీడీవో, దోమకొండ స్పెషల్ ఆఫీసర్ చెన్నారెడ్డి,తాసిల్దార్ సంజయ్ రావు, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి సౌజన్య, ఎంపీటీసీలు కడారి రమేష్ నిమ్మశంకర్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

వస్త్ర దుకాణాల్లో, మున్సిపాల్టీలో విజిలెన్స్ అధికారుల దాడులు

అవినీతి అధికారులకు చెక్ పడేనా..?


తనిఖీలు చేపడుతున్న విజిలెన్స్ అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు బుధవారం సోదాల నిర్వహించారు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే రమణారెడ్డి కామారెడ్డి మున్సిపల్ లోని అవినీతి జరిగిందని వివిధ శాఖలపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంట్లో భాగంగా బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రానికి విజిలెన్స్ అధికారుల బృందం చేరుకుని కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంతో పాటు ప్రముఖ వస్త్ర దుకాణాలపై సోదాల నిర్వహించారు. కామారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయంలో నాలుగు విభాగాలపై రమణారెడ్డి ఫిర్యాదు చేసిన అంశాలను సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు అందించాలని గతంలోనే విజిలెన్స్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించి బుధవారం మున్సిపల్ కార్యాలయంలోనే వారి ఆధ్వర్యంలోనే సోదాలు చేపట్టారు.ప్రధానంగా టౌన్ ప్లానింగ్ తో పాటు సానిటరీ ,రోడ్స్, రెవెన్యూ కనెక్షన్స్ పై ఫిర్యాదులు అందడంతో వాటిపైనే దృష్టి సారించారు.పట్టణంలో నిర్మిస్తున్న భారీ అంతస్తుల నిర్మాణంలో సెల్లార్ పనులు తదితర వాటి విషయాలపై ఆరా తీసినట్లు సమాచారం.అలాగే వివిధ శాఖల్లో అవినీతిపై పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరిస్తున్నారు. త్వరలోనే నివేదికను తయారుచేసి చర్యలకు రాష్ట్ర అధికారులకు పంపనున్నట్లు విజిలెన్స్ అధికారులు పేర్కొనడంతో, మున్సిపల్ సిబ్బంది హడలెత్తిపోయారు. అవినీతి అధికారులకు చెక్ పడనున్నట్లు తెలుస్తుంది.

కోట్పా చట్ట సవరణతో బీడీ పరిశ్రమ ధ్వంసం

- బీడీ కార్మికులకు ఉపాధి దూరం
- కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక విధానాలను ప్రతిఘటిద్దాం
- 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దాం
- తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపు



సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మికుల హక్కులను హరిస్తూ, వారిని ఉపాధికి దూరం చేసే కుట్రలు పన్నుతుందనితెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, దీంతో పాటు పాటు బీడీ పరిశ్రమను ధ్వంసం చేసే విధంగా కోట్పా చట్ట సవరణను తీసుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీడీ కార్మికులను ఉపాధికి దూరం చేసే ఆ చట్ట సవరణను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక విధానాలను ప్రతిఘటిద్దామని, ఈ నెల 16 దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో తెలంగాణ బీడీ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కి హెడ్ ఆఫీస్ నిజామాబాద్‌లో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కె గోపాలస్వామి, ఎస్ వి రమ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నూర్జహాన్ మాట్లాడారు. 'బిజెపి ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ సామాన్య ప్రజల హక్కులపై దాడి చేస్తున్నది. దేశానికి ఆర్థిక వనరులను సమకూర్చే ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్ముతున్నది. కార్మికవర్గం అనేక పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చింది. సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కులను రద్దు చేసింది. లాకౌట్లు, లే-ఆఫ్లు, వేతనాల తగ్గింపు, కార్మికుల తొలగింపులు, కార్మికుల ఉపాధి యజమానుల ఇష్టంపై ఆధారపడే దుర్మార్గపు విధానాలను లేబర్ కోడ్లలో పెట్టారు. అంతేకాదు బీడీ వెల్ఫేర్ యాక్ట్ రద్దు చేసి కార్మికుల సంక్షేమం కోసం 1 శాతం నిధులు లేకుండా చేసింది. కేంద్ర బిజెపి ప్రభుత్వం కోప్టా చట్టం-20230 సవరణలు తెచ్చి బీడీ పరిశ్రమపై అనేక ఆంక్షలు పెట్టింది. బిజెపి మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని జాయింట్ ప్లాట్ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో బీడీ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని' పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- స్థాయి సంఘం సమావేశంలో జడ్పీ చైర్మన్


మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

గ్రామా లలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్ నీటిపారుదల గ్రామీణ నీటి సరఫరా ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులకు జడ్పీ చైర్‌పర్సన్ దఫెదర్ శోభ రాజు సూచించారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. విద్యా, వైద్యం స్థాయి సంఘ సమావేశం జడ్పీ చైర్పర్సన్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, ప్రధానమంత్రి పథకం కింద జిల్లా నందు 150 పాఠశాలలు ప్రతిపాదనలు పంపగా, నాలుగు సంవత్సరాల పాఠశాలల విద్యార్థుల అటెండెన్స్, ఫలితాలు తీరు, ఇతర ప్రమాణాలు ఆధారంగా జిల్లా లో 23 పాఠశాలలు ఎంపిక అయ్యాయని ఈ పాఠశాలలకు మొత్తం నిధులు కేంద్రం ప్రభుత్వం ద్వారా మంజూరు అవుతాయన్నారు. 15వ ఆర్థిక సంఘం 2024 - 25 సంవత్సరం సంబంధించిన ఆర్థిక ప్రణాళిక గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ లలో ప్రణాళికలు సంబంధిత అధికారులతో చర్చించి, తొందరగా ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక ఆమోదంపై ఈ నెల 10వ తేదీన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించు చున్నామని, సర్వసభ సమావేశము లో జిల్లాకు కేటాయించబడిన నిధులకు సంబంధించిన ఆర్థిక ప్రణాళిక వివరాలు వివరించనున్నట్టు తెలిపారు. సమావేశం లో గాంధారి జడ్పిటిసి సభ్యులు శంకర్ నాయక్ , బిచ్కుంద జడ్పిటిసి సభ్యురాలు భారతి , జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి సాయగౌడ్ , జిల్లా వైద్య శాఖ అధికారి, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ జల విద్యాశాఖ అధికారి, ఆయుష్ అధికారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాన్సువాడకు బాద్షా నేనే

- ఇన్‌చార్జీలు ఏమీ చేయలేరు
- ఎవరు అధైర్య పడొద్దు.. అండగా ఉంటా
- నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి


కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న స్పీకర్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నియోజకవర్గం ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఎవరు అధైర్య పడొద్దని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణ శివారులో ఓ ప్రైవేటు కల్యాణ వేదికలో నియోజకవర్గస్థాయి నాయకుల కార్యకర్తల ప్రజాప్రతినిధుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ ప్రత్యేక సమావేశానికి బాన్సువాడ నియోజకవర్గ 9 మండలాల నుంచి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా తీర్పును గౌరవిస్తూ నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళల అండగా ఉంటానని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గం ప్రజలు తనను ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించి నియోజకవర్గం ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎక్కడ వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. ప్రజా తీర్పునకు కట్టుబడి కొత్త ప్రభుత్వానికి స్వాగతిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన ప్రకారం హామీలను నెరవేర్చాలని అన్నారు. ఇక నుంచి పూర్తి సమయం బాన్సువాడ నియోజక వర్గానికే కేటాయిస్తా న్నారు. నాయకులు, కార్యకర్తలు ఎలాంటి ఆందోళ నకు గురికాకూ డదని, తాను అండగా ఉంటానంట న్నారు. ఏ ఒక్క కార్యకర్త మీద దాడి జరిగినా క్షణాల్లో అక్కడ చేరుకుంటానని వారికి ఎలాంటి భయం లేకుండా చూస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గనికి తానే బాస్ నని అన్నారు. ఎవరూ అధైర్య పడవద్దని ఆయన భరోసా కల్పించారు.

బాన్సువాడలో కొంతమంది నాయకులు కేవలం వారు పార్టీ ఇన్ ఛార్జ్ లేనని, తాను ప్రజల చేత ప్రజాస్వామ్యం బద్ధంగా ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యేనని తెలిపారు. రాష్ట్రంలో అధికారం పోయినప్పటికీ తాను బాన్సువాడకు ఎమ్మెల్యేగా ఉన్నానని బాన్సువాడను అభివృద్ధి విషయంలో కానీ, ప్రజల , నాయకులు, కార్యకర్తల విషయంలో కానీ ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఉంటానని వెల్లడించారు. ఉడుత బెదిరింపులకు ఎవరు భయపడకూడదని, ప్రజలకు కార్యకర్తలకు ఎప్పటికీ అండగా ఉంటన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,. నియోజకవర్గ సీనియర్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి,. నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే జహీరాబాద్ ఎంపీగా పోటీ చేస్తా :

డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



అధిష్టానం అవకాశం ఇస్తే బీఆర్ఎస్ పార్టీ నుంచి జహీరాబాద్ ఎంపీ గా పోటీ చేస్తానని డీసీసీబీ చైర్మన్ భాస్కర్ రెడ్డి అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడారు. బాన్సువాడ నియోజకవర్గం కార్యకర్తలు అధైర్య పడొద్దని, అందరి అండగా ఉంటామన్నారు. ఎంపీగా పోటీ చేయడానికి తాను దరఖాస్తు పెట్టుకున్నట్లు పోచారం భాస్కర్ రెడ్డి వెల్లడించారు. ప్రజా సేవ చేయడానికి అధిష్టానం తనకు జహీరాబాద్ ఎంపీ టికెట్ ఇస్తే తాను పోటీలో ఉంటానని ఆయన వెల్లడించారు.

వివాహితపై లైంగికదాడికి యత్నం

నవతెలంగాణ-నందిపేట్

వివాహితపై ఓ యువకుడు లైంగికదాడికి యత్నించాడు. ఈ ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బాధితురాలు నాలుగేండ్ల క్రితం ఆంధ్రప్రాంతం నుంచి వలస వచ్చి నందిపేట్ మండల కేంద్రంలోని ఓ కాలనీలో నివాసముంటున్నారు. బుధవారం ఆమె భర్త కూలి పని కోసం బయటకు వెళ్లగా మధ్యాహ్నం సమయంలో ఇంట్లో మహిళ ఒంటరిగా ఉండడం గమనించిన యువకుడు ఆమె ఇంట్లోకి వెళ్లి తనకు సహకరించాలని కావాలంటే డబ్బులు ఇస్తానని లైంగికదాడికి యత్నించాడు. మహిళ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి దేహ శుద్ధి చేశారు. బాధితురాలు భర్తకు ఫోన్ చేయగా అతను వచ్చే లోపు యువకుడు పారిపోయాడని తెలిపింది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అందరి సహకారంతో గ్రామాభివృద్ధి


ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నయీం

నవతెలంగాణ-జుక్కల్

అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని సోఫూర్ జీపీ ప్రత్యేక అధికారి ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ నయూమ్ అన్నారు. బుధవారం నాడు సోఫూర్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జీపీ భవనంలో జేపిఎస్ ఆశోక్ రాథోడ్ అధ్వర్యంలో ప్రత్యేక అధికారికి సన్మానించారు. ప్రత్యేక అధికారుల పాలనలో రాజకీయాలకు సంబంధం ఉండదని, ఎవరి పని వారు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి ఆశోక్ రాథోడ్ మాజీ సర్పంచ్ అనుషాబాయి, గ్రామపెద్దలు శివాజీ పటేల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముద్దుకృష్ణను అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇటీవల జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో జిల్లా నుంచి పాల్గొన్న ఏకైక ఉపాధ్యాయుడు ముద్దుకృష్ణను కలెక్టర్ హనుమంతుల రాజీవ్ గాంధీ అభినందించారు. విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ సైంటిఫిక్ టెంపర్ వృద్ధి చేస్తూ వివిధ రకాల సైన్స్ ఫెయిర్లలో రాష్ట్ర జాతీయ స్థాయికి తీసుకువెళ్లడంలో ముద్దు కృష్ణ కృషిని అభినందించారు. ఇన్నోవేటివ్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేయడంలో ముద్దుకృష్ణ ప్రథమ స్థానంలో ఉంటారు. ముద్దు కృష్ణ నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

పాట్నాలో క్యారం పోటీలకు భీంగల్ వాసులు ఎంపిక




ఎంపికైన భీంగల్ వాసులు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

పట్టణ కేంద్రానికి చెందిన డి. రవీందర్ గౌడ్, ఏజీ ఆఫీస్ హైదరాబాద్‌లో పనులు కొనసాగిస్తున్నారు. అలాగే నూతికట్టు సతీష్ ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్నారు.

వీరిద్దరూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్యారం పోటీలో ఎంపికయ్యారు. ఈనెల 10 నుండి 15 వరకు జాతీయ క్యారం పోటీలకు ఎన్నికయ్యారు. వీరు మాట్లాడుతూ.. పాట్నాలో జరుగుతున్న క్యారం పోటీలకు ఎన్నికైనందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.. క్యారం పోటీల్లో పాల్గొని ఖచ్చితంగా క్యారంలో గెలుపుతో తిరిగి వస్తామని తెలిపారు.

విజయ్ హైస్కూల్లో ఫుడ్‌ఫేట్, క్రాఫ్ట్ మేళా



క్రాఫ్ట్‌మేళా పరిశీలిస్తున్న సొసైటీ సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

స్థానిక విజయ్ హైస్కూల్లో ఫుడ్ఫేట్, క్రాఫ్ట్‌మేళా బుధవారం ఘనంగా నిర్వహించారు. అయోధ్య శ్రీరాముని మండపాన్ని ఏర్పాటుచేసారు. కార్యదర్శి డాక్టర్ అమృతలత, ట్రెజరర్ సిహెచ్. లలితాదేవి, సొసైటీ సభ్యులు ఏ. తారాచౌదరి, కె. విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్.కె.జీ. విద్యార్థులు రూపొందించిన క్రాఫ్ట్ మేళాను లలితాదేవి, 1 నుండి 5వ తరగతి విద్యార్థులు రూపొందించిన కళాకృతులను తారాచౌదరి ప్రారంభించారు. అనంతరం ఫుడ్ఫేట్‌లో భాగంగా 6వ తరగతి విద్యార్థులు వారి పాఠ్యాంశాలలో భాగంగా ఏర్పాటుచేసిన రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారపదార్థాలను అతిథులు ఆస్వాదించారు. 7వ తరగతి విద్యార్థులు చేసిన క్రాఫ్ట్ క్లే వస్తువులను పరిశీలించి నచ్చినవి కొనుగోలు చేశారు. వెజిటేబుల్ కార్వింగ్‌లో కూరగాయలను, పండ్లను ఉపయోగించి వివిధ రకాల పక్షులను, జంతువులను, పువ్వులను అందంగా, ఆకర్షణీయంగా తయారుచేశారు. విద్యార్థుల సృజనాత్మక శక్తిని, వారిని ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను అతిథులు అభినందించారు. కార్యక్రమంలో విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా. అమృతలత, సొసైటీ మెంబర్స్ లలితాదేవి, తారాచౌదరి, విజయలక్ష్మి, కరస్పాండెంట్ వి.ప్రభాదేవి, అకడమిక్ డైరెక్టర్ టి.వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి.సుజాత, ప్రిన్సిపాల్ విజేత మరియు ఫుడ్ఫేట్ ఇంచార్జ్ నవ్యశ్రీ పాల్గొన్నారు.

దారి తప్పిన సంకేతం

- వంగిన సిగ్నల్ స్తంభం, పెను ప్రమాదాలకు అవకాశం



వంగిన సిగ్నల్ స్తంభం

నవతెలంగాణ-బాల్కొండ

రహదారిపైన ఏర్పాటు చేసే సంకేతాలతో రోడ్డు ప్రమాదాలకు నివారణగా పరిగణిస్తారు. కానీ బాల్కొండ మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామం వద్ద జాతీయ రహదారి 44పై సిగ్నల్స్ స్తంభం పూర్తిగా ఓవైపు వంగడంతో ప్రమాదాలకు నెలువుగా మారింది. నేషనల్ హైవే పై చిట్టాపూర్ వద్ద ప్రధాన క్రాసింగ్ కూడలిగా ఉంది. ఇక్కడ ఈ సిగ్నల్ గమనించకుండా భారీ వాహనాలు అత్యంత వేగంతో రావడం జరుగుతుందని, గ్రామాలలోకి వెళ్ళే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎలాంటి ప్రమాదం సంభవించక ముందే హైవే అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

బాల్కసుమన్‌పై ఫిర్యాదు



బాల్కసుమన్‌పై ఫిర్యాదు చేస్తున్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-మోపాల్

రెడ్డి సంక్షేమ సంఘం 369 గడప తరపున నిజామాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సైకి చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే భాల్కత్ సుమన్ పై బుధవారం ఫిర్యాదుచేశారు. ఆయన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల రెడ్డి కుటుంబాల మనోభావాలను దెబ్బతీసే విధంగా చెప్పుతో కొడతామని అనడం కరెక్ట్ కాదని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిరెడ్డి మాట్లాడుతూ తక్షణమే అయనపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, అధ్యక్షులు గుడిపల్లి నాగిరెడ్డి ఉపాధ్యక్షులు గాధరి సంజీవరెడ్డి, ల్యాబ్ గంగారెడ్డి, శాతవాహన గంగారెడ్డి, సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రజాతంత్ర, సోషలిస్ట్ విప్లవమే లక్ష్యం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రస్తుతం దేశంలో ప్రజాతంత్ర, సోషలిస్ట్ విప్లవమే సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ లక్ష్యమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పీసీసీ సిపిఐ (ఎంఎల్), సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, సిపిఐ (ఎంఎల్) ఇన్సియేటివ్ రివల్యూషనరి పార్టీలు విప్లవోధ్యమమే ఏకైక ఎజెండాగా ఐక్యం అవుతున్నాయన్నారు. మార్చ్ 3,4,5 తేదీల్లో ఖమ్మంలో 50వేల మందితో భారీ ర్యాలీ, బహిరంగసభను నిర్వహించడం జరుగుతుందన్నారు.దేశ ప్రధాని మోడీ నియంతృత్వంతో పాలనా సాగిస్తున్నాడని, రాముడు పేరుతో, రాముడి జపంతో మాత్రమే పాలనా సాగిస్తూ దేశాన్ని వెనక్కి తీసుకెళ్తున్నాడని తెలిపారు. ప్రజలు మతోన్మాద పార్టీలకు గోరికట్టి, విప్లవ పార్టీల వైపు నిలవాన్నారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సారా సురేష్, జి.కిషన్, సత్తెక్క, కమ్మర్ పల్లి కార్యదర్శి అశోక్, నాయకులు సత్యనారాయణ, బాలకిషన్, ఉట్నూర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో అనార్థలపై అవగాహన

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నారాయణపూర్ గ్రామంలో పోలీస్ శాఖ అధ్వర్యంలో ఎస్సై యాదగిరి గౌడ్ గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై గ్రామస్తులకు బుధవారం అవగాహన కల్పించారు. గంజాయి, డగ్స్ లాంటి నిషేధిత మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలను, నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కారక్రమంలో ఏఎస్సై, పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

దోమలు బాబోయ్.. దోమలు

నవతెలంగాణ-నందిపేట్

పట్టణం, పల్లె అని తేడా లేకుండా దోమలు ప్రజలను ఇటు పశువులను కాటువేస్తూ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దీంతోపాటు సాయంత్రం ఆరు దాటింది అంటే చాలు ద్విచక్ర వాహనాదారుల కళ్లల్లో పడి నోట్లో పడి చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా పల్లెల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక మురికి నీరు అక్కడక్కడా నిల్వ ఉండటంతో దోమల బెడద ఎక్కువ ఉంది.దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.



రాత్రివేళ పశువుల వద్ద దోమల బెడద ఉండటంతో పొగ పెట్టిన దృశ్యం

అపరిశుభ్రతే కారణం..

ఏడాది నుంచే తమ పదవి కాలం ముగుస్తుందని సర్పంచ్‌లు తమ తమ గ్రామాలను పట్టించుకోవడం మానేశారు. దీంతో మురుకి కాల్వలు శుభ్రం చేయక దోమల మందు పిచికారీ చేయక ప్రజలు డెంగ్యూ, మలేరి యా, వైరల్ జ్వరాలు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. ఊరి శివార్లలో నీరు నిల్వ ఎక్కువగా ఉన్నందున దోమల బెడద తీవ్రంగా ఉంది. పట్టణాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రాత్రి ఐతే చాలు ప్రజల బయట ఎక్కడ కూర్చున్న జనాల చుట్టూ తిరుగుతూ కరుస్తున్నాయి. దీంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

ప్రత్యేకాధికారులు దృష్టి సాధించాలి..

గత వారం రోజుల క్రితం సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరి రెండో తేదీన ప్రత్యేకాధికారులు విధుల్లో చేరారు. ప్రస్తుతం మలేరియా, డెంగ్యూ వైరల్ జ్వరాలతో ఏటా లక్షలాది మంది చనిపోతున్నారు. వేలల్లో చికిత్స పొందుతున్నారు. ఈ వ్యాధుల వ్యాప్తికి ప్రధాన కారణం దోమలు. కావున అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఫాగింగ్ యంత్రాలతో దోమల మందు పిచికారీ చేసి దోమల నివారణకు పాటుపడాలి.

దోమల నివారణ చేపట్టాలి: పురుషోత్తం



గత కొంత కాలంగా దోమల బెడద ఎక్కువైంది. గ్రామ సర్పంచికి చెప్పిన పట్టించుకోలేదు. డ్రైనేజీ సరిగా లేక మురికి నీరు పేరుకుపోయింది. రాత్రి ఐతే చాలు పశువులకు పాలు పితకాలి అంటే పొగ పెట్టి పితుకుతున్నాం. ప్రత్యేకాధికారుల పాలనలో కొంచెం శ్రద్ధ వహించి దోమల నివారణ చేపట్టాలి.

అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి: దుబాయ్ శ్రీను



రాత్రుల్లో ద్వి చక్ర వాహనంపై వెళ్ళాలి అంటే భయ మేస్తుంది. కళ్ళల్లో పడుతున్నాయి. గ్రామ శివారులో మురికి నీరు, పందుల స్వైర విహారం ఎక్కువగా ఉంది.దీంతో దోమలు బాగా పెరిగాయి. పశువులకు కరువడంతో తెంపుకుంటున్నాయి. గేదెలు పాలు ఇవ్వడం లేదు. పై అధికారులకు చెబితే ఒక్కసారి తూతూ మంత్రంగా పిచికారీ చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ చూపి దోమల నివారణ చేపట్టాలి.

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి : సిపిఐ



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ నాయకులు అన్నారు. నాయకులు పి.సుధాకర్, దుబాస్ రాములు, వై ఓమయ్య, విటల్ గౌడ్, నల్ల గంగాధర్, బర్ల సునీల్ కుమార్ ల ఆధ్వర్యంలో కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల , మిర్జాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించారు. ఉపాధ్యాయులతో చర్చించి సమస్యలను తెలుసుకున్నారు ,జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు మెరుగుపరిచి ఉపాధ్యాయ పోస్టులతో పాటు నాన్ టీచింగ్ స్టాఫ్ , కార్యాలయ సబార్డినేటర్స్, నైట్ వాచ్మెన్, స్కావెంజర్ లను నియమించాల్సిన అవసరం ఉందని అన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న పాత్రలు పాడైనందున కొత్త పాత్రలు ప్రభుత్వం ఇవ్వాలని, మరుగుదొడ్లలో సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. మిర్జాపూర్ ప్రాథమిక పాఠశాల కూలిపోనున్నదని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ తరగతి గదులు లేక పక్కనున్న మహిళా సంఘం భవనంలో తరగతి గదులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పాఠశాల భవనం ముందున్న రేకులు ఊడిపోయి విద్యార్థుల మీద పడే ప్రమాదం ఉన్నందున ఎంఈఓ స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- మండల వ్యవసాయ శాఖ అధికారి మహేందర్ రెడ్డి



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని బోదేపల్లి గ్రామంలో వరి పంటను బుధవారం మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి పరిశీలించి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి నాట్లు వేసి 15 నుంచి 25 రోజుల మధ్యలో ముగిపురుగు, కాండం తొలచు పురుగు నివారణకు కార్టపు హైడ్రా క్లోరైడ్ ప్లస్ ఇమా మెక్టిన్ బెంజయిట్ మూడు కిలోలు లేదా క్లోరాంతర నిలిప్రోలు గుళికలు నాలుగు కిలోలు ఏదేని ఒకదానిని చల్లుకోవాలన్నారు. వరి పైరు నాటి 40 నుంచి 60 రోజుల మధ్యలో మోగి పురుగు నివారణకు కార్టపు హైడ్రా క్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరాంతర నిల్ప్రోలు 60 ఎంఎల్ ఏదేని ఒకదానిని రెండు వందల లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాలని చెప్పారు. అగ్గి తెగులు గమనించిన వెంటనే ట్రై సైక్లోజోల్ 120 గ్రాములు లేదా ఐసోప్రో త యోలిన్ 300ఎంఎల్‌ను ఏదేని ఒకదానిని రెండు వందల లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాలని తెలిపారు. యూరియాను అధికంగా వాడడంవల్ల అగ్గితెగులు అధికంగా వచ్చే ఆస్కారం ఉంటుందని, అవసరం మేర మాత్రమే వాడాలని చెప్పారు. యాసంగిలో జింకు లోపం వరిలో కనబడుతుంది కావున జింకులోప నివారణకు రెండు గ్రాముల జింక్ సల్ఫేట్‌ను లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలనీ ఏవో సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, ఏఈఓ నిహారిక, రైతులు పాల్గొన్నారు.

స్కూళ్లో బెంచీలు, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తా

- గావ్ చలో అభియాన్‌లో ఎమ్మెల్యే ధన్‌పాల్



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇందూర్ పట్టణం దుబ్బలోని డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గావ్ చలో అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మొదట దుబ్బ హై స్కూల్ సందర్శించారు స్కూల్ ఉన్న మౌలిక సౌకర్యలను పరిశీలించి అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, స్కూల్‌లో బెంచీలు, ఫాన్స్, టాయిలెట్స్ సమస్యలు ఉన్నాయని విద్యార్థులు తెలుపగ, ఎమ్మెల్యే స్పందిస్తూ తన ట్రస్ట్ ద్వారా సొంత నిధులతో బెంచీలు, ఫాన్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై ఇంచార్జి మినిస్టర్‌తో మాట్లాడి నియోజకవర్గ నిధుల ద్వారా వాటిని త్వరతగతిన పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డివిజన్‌లో ఎలమ్మ దేవాలయంను స్థానిక నాయకులతో కలిసి దర్శించుకోని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. దళిత బస్తిలో కులపెద్ద గంగయ్య ఇంట్లో తేనిటీ విందులో పాల్గొని బస్తి పెద్దమనుషులతో మాట్లాడి కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక బిజెపి నాయకులతో సమావేశమై కేంద్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం తీసుకొచ్చిన అనేక పథకాలను ఇంటింటికి తీసుకుపోవా లని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అర్బన్ నుండి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని లక్ష ఓట్లు టార్గెట్ పెట్టుకొని కార్యకర్తలు కష్టపడి పని చేయాలనీ సూచించారు. ఇందూర్ పార్లమెంట్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించి నరేంద్రమోడీ కి బహుమతి గా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉప అధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు గడ్డం రాజు, కార్పొరేటర్ ప్రవళిక శ్రీధర్, మరియు బీజేపీ నాయకులు రంజిత్, భాస్కర్ శివునూరి, బట్టి కిరి ఆనంద్, చింతకాయల రాజేందర్ గట్ల గంగాధర్ రామడుగు భగత్ మరియు కార్యకర్తలు బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

గుడిసె దగ్ధం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని ముదక్ పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రాజా గౌడ్ అనే వ్యక్తికి సంబంధించిన కల్లుబట్టిని అర్ధరాత్రి సమయంలో నిప్పు పెట్టారని బాధితుడు తెలిపాడు. దాదాపు లక్ష రూపాయలు వరకు ఆస్తి నష్టం జరిగిందని అందులో ఉన్న సీసాలు కొంతవరకు పెట్టెలు మరియు ఫర్నిచర్ సంబంధించి వస్తువులు కాలి బూడిద అయ్యాయని అన్నారు. ఘటనపై పోలీసులు ఎంక్వయిరీ చేస్తున్నారు.

రికార్డులు పరిశీలించిన ఏసీపీ

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ పోలీస్ స్టేషన్, ఆర్మూర్ రూరల్ సర్కిల్ ఆఫీస్‌ను ఆర్మూర్ ఏసిపి జగదీష్ చందర్ బుధవారం సందర్శించారు. పోలీసు సిబ్బందికి, సర్కిల్ ఎస్సైలకు పలు సూచనలు చేశారు. నేరాలు, దొంగతనాలు జరగకుండా పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు.

ఎమ్మెల్యేకు సన్మానం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణకు ఘనంగా సత్కరించారు. నిజామాబాద్ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ (పిఎంపి) అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారు కెమిస్ట్, డ్రగిస్ట్ బిల్డింగ్ ఎల్లమ్మ గుట్టలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాను ఘనంగా సన్మానించారు, అనంతరం క్యాలెండర్, డైరీ లను వారి చేతుల మీదుగా పంపినీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రాథమిక చికిత్స చేస్తూ ప్రజలను కాపాడే వైద్యులు దేవునితో సమానం అని అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా వైద్య సేవలు అందించే పి ఎంపిలను కొనియాడారు ఎల్లవేళలా వారికీ అండగా ఉంటానని, అలాగే అసోసియేషన్ భవన నిర్మాణానికి 2 లక్షల ఆర్థిక సహాయం కూడా చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు పుల్గం మోహన్, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, కోశాధికారి ఎస్ పోషాద్రి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, భాస్కర్ శివునూరి,బట్టికిరి ఆనంద్, చింతకాయల రాజేందర్, గట్ల గంగాధర్, రామడుగు భగత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ విద్యార్థులకే రేయాన్ష్ హెూటల్ మేనేజ్మెంట్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కౌన్సిల్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రారంభించినట్లు 'రియాన్ హెూటల్ మేనేజ్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ జగన్ అనుప, డైరెక్టర్ మహేందర్ గడ్డం తెలిపారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా ది గ్రేట్ ఖలీ (వరల్డ్ హెవీ వెయిట్ ఛాంపియన్ ఇన్ హిస్టరీ), గెస్ట్ ఆఫ్ హానర్‌గా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వస్తున్నారని అన్నారు. నిజామాబాద్‌లో పదోతరగతి, ఇంటర్ చదివిన విద్యార్థులు వన్ ఇయర్ డిప్లమా కోర్సులో అడ్మిషన్ తీసుకోవచ్చని అతి తక్కువ ఫీజుతో 100 శాతం ప్లేస్మెంట్ కల్పిస్తూ ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ హెూటల్ మేనేజ్మెంట్ కోర్సు నాలుగు విభాగాలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, సగటున 1000 ఖాళీలు ఉంటే 500 మంది మాత్రమే ప్రతి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారని గుర్తు చేశారు.

డిప్లమా పూర్తి చేసిన విద్యార్థులకు హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ, లాంటి మహానగరాలలో అవకాశాలు మెండుగా ఉన్నాయని, గల్ఫ్, అబ్రాడ్ లాంటి దేశాలలో ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కోర్సు ఆరు నెలల పాటు థియరీ తరగతులు, ఆరు నెలల పాటు ప్రాక్టికల్ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో రేయాన్ష్ కళాశాల ఇంచార్జీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ గల్ఫ్ ఏజెంట్లు, సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పోలీస్ కమిషనర్ వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో గల్ఫ్ ఏజెంట్లు సంస్థలు ఉపాధికల్పిస్తామని, వీసా, పాస్‌పోర్టు ట్రావెల్, టూరిజం సర్వీసుల పేరుతో ఎలాంటి అధికార లైసెన్స్ అనుమతి లేకుండా వ్యాపారం నిర్వహిస్తూన్నారని, అలాగే నకిలీ జాబ్ లేటర్లు చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో లైసెన్సులేని వ్యక్తులు మరియు సంస్థలు పైన పేర్కొన్న చట్టవిరుద్ధమైన పద్ధతుల ద్వారా చాలా మంది అమాయకులను మోసగిస్తున్నారని, వీరిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు అయ్యాయని పేర్కొన్నారు. కావున అటువంటి గల్ఫ్ ఏజెంట్లకు ఇల్లు లేదా దుకాణాల సముదయాలు కిరాయికి ఇచ్చేముందు వారి పూర్తి వివరాలను సంబంధిత పోలీస్ వారి దృష్టికి తీసుకువచ్చి, పోలీసువారి అనుమతి తీసుకొన్న తరువాతఎ కిరాయికీ ఇవ్వాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ యజమానులకు, ప్రజలకు సూచించారు.

ఎవ్వరయిన నకిలీ గల్ఫ్ ఏజెంట్లు ఉన్నట్లు సమాచారం తెలిస్తే దగ్గరలోని పోలీస్ వారికి తెలియజేసి సహకరించాలన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదు

- డీసీసీ డెలిగుట్ తక్కురి దేవేందర్



మాట్లాడుతున్న డీసీసీ డెలిగుట్ దేవేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి లేదని డిసిసి డెలికేట్ తక్కురి దేవేందర్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్లూర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలను ఇంటికో ఉద్యోగం ఇస్తామని, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని, ప్రతి గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని, రైతులకు రుణమాఫీ చేస్తామని ఇలా ఎన్నో హామీలను అమలు చేయకుండా పదేళ్లు అధికారం అనుభవించి తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొమ్ముల రవీందర్, జిల్లా నాయకులు బోనగిరి లక్ష్మణ్, మారుపక నరేష్, ఎనేడ్ల గంగారెడ్డి, తక్కురి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

పాదయాత్రగా పండరీపూర్‌కు..


పాదయాత్రగా బయలు దేరిన భక్తులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
పెద్దకొడప్‌గల్ మండలంలోని వడ్లం నుండి వార్కరి భక్తులు పాదయాత్రగా బయలు దేరారు. గ్రామంలో ఏకాదశి సందర్భంగా రాత్రంతా మరాఠీ, తెలుగు, శివ భక్తి భజన పాటలతో జాగరణ చేసి తెల్లవారుజామున ద్వాదశిని పురస్కరించుకుని మగవారి దర్శనం కొరకై వడ్లం గ్రామం నుండి భక్తులు పాదయాత్రకు బయలుదేరారు. పాదయాత్రలో భజన వార్కర్ రాజప్ప పటేల్, ఎర్రోళ్ల బాబు మహారాజ్, పెద్దకాపు గంగారం తదితరులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో శామప్ప పటేల్, రాజేందర్ మాలి పటేల్, భీమప్ప,విశ్రాంతి ఉద్యోగి బుజప్ప వార్ చంద్రప్ప, సైరామ్ మహారాజ్, హనుమాన్లు మహారాజ్ , పాల్గొన్నారు.

స్కూల్ ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ఎంపీడీవో రాణి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
మండలంలోని కాస్లాబాద్ గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి ఎంపీడీఓ రాణి కొబ్బరి కాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఎంపీడీఓ రాణి మాట్లాడుతూ ఎన్ఆర్ఇజీఎస్ పథకంలో 14.85 లక్షల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిఓ సూర్యకాంత్, పంచాయతీ రాజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,ఎంపిటిసి సాయిలు,గ్రామ పెద్దలు హన్మండ్లు, హైమద్,తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట

నవతెలంగాణ-సదాశివనగర్
అవగాహన కలిగి ఉంటే సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట వేయొచ్చని, కావున ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్ సూచించారు. సదాశివనగర్ మోడల్ స్కూల్లో సైబర్ క్రైమ్ ఆన్‌లైన్ మోసాల తీరు, వాటిని అడ్డుకోవడంపై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపల్ భానుమతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యంగా బ్యాంక్ అకౌంట్ మోసాలను వివరిస్తూ అనవసరమైన లింకులు గాని ఓటీపీలు గాని ఇతర రిక్వెస్టులను గాని ఎట్టి పరిస్థితుల్లో ఆమోదం తెలుపవద్దని వివరించారు. ముఖ్యంగా యువత పరిచయం లేని వ్యక్తులతో చాటింగులు సంక్షిప్త సమాచారాలు చేయవద్దని ఒకవేళ అలాంటి పరిస్థితులు ఉంటే 1930కు వెంటనే సమాచారం ఇచ్చినట్లయితే ఆన్లైన్ మోసాల నుండి రక్షించుకోవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్మ హిమబిందు, ఎస్సై ఎస్ రాజు, ఏ.ఎస్సై నరసయ్య, వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాసరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, విండో చైర్మన్ కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.


సదాశివనగర్: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు


పెద్దకొడప్‌గల్‌లో...

సైబర్ నేరాగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్ఐ కోనా రెడ్డి విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందన్నారు. మహిళలు, పిల్లలే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్నారని విద్యార్థులకు వివరించారు. ఆన్‌లైన్‌లో ఎన్నో రకాల యాప్‌ల ద్వారా వివిధ షాపింగ్‌లు, ఉద్యోగాలు, లావాదేవీలు తదితర అవసరాల నిమిత్తం విరివిగా ఆన్ లైన్ సేవలను వినియోగించడం పెరిగిందని, దీన్ని దీన్ని ఆసరా చేసుకొని సైబర్ నేర స్థులు లోన్లు ఇస్తామని, తక్కువ ధరకు వస్తువులు ఇస్తామని చెప్పి డేటా సేకరించి బ్యాంకుల్లో ఉన్న నగదును కాజేసి తిరిగి వేధింపులకు గురిచేస్తున్నా రని వివరించారు.

పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

- **పాడి రైతులు వినియోగించుకోవాలి: కామారెడ్డి జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సింహరావు**


పశువుకు వైద్యం చేస్తున్న పశువైద్యాధికారి

నవతెలంగాణ-కామారెడ్డి
తెలంగాణ రాష్ట్ర పశు గణ అభివృద్ధి సంస్థ వారి ఆర్థిక సహకారంతో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం నిజామాబాద్ పశుసంవర్ధక శాఖ, కామారెడ్డి విజయ డెయిరీ పాలకేంద్రం వారి ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో ఉచిత గర్భకోశ వ్యాధి ఉచిత శిబిరం, ఉచితంగా మందులు పంపిణీ తో పాటు రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సింహరావు మాట్లాడుతూ శిబిరం, ఈ అవగాహన సదస్సు ప్రతినెల నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇలాంటి అవకాశాన్ని గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సారంపల్లి విజయ డైరీ పాలకేంద్రం అధ్యక్షులు ఆకుల రవికుమార్, మాజీ సర్పంచ్ మామిండ్ల నాగయ్య, ఉత్తమ రైతు నాగరాజు, రైతు మారుతి మాట్లాడారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ కృష్ణ, బాలు, బాబా గౌడ్, శ్రీనివాస్, విజయ డైరీ పాలకేంద్రం సెక్రెటరీ గోపాల్, లింగయ్య, నర్సింలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెట్లు పడితే తొలగించే నాథుడే లేడు

- **సర్వసభ్య సమావేశంలో అధికారులపై సభ్యుల ఆగ్రహం**

నవతెలంగాణ-లింగంపేట్
మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథం కార్యాలయంలో బుధవారం ఎంపీపీ గరీబున్నీసా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అయితే పలు శాఖల అధికారుల తీరు పట్ల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలివీచిన సందర్భంలో చెట్లు విరిగి రోడ్డుపై పడితే ఆర్అండ్‌బీ అధికారులు స్పందించడం లేదని, పోలీసులు వచ్చి తొలగిస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. చెట్లు తొలగించిన తర్వాత అధికారులు వస్తున్నారని తెలిపారు. దీంతో ఇక నుంచి వెంటనే స్పందించాలని ఆర్ అండ్ బీ అధికారి రవితేజకు జడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి సూచించారు.
ఈసమావేశంలో విద్యుత్ శాఖ ఏ ఈ సాయినాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలనే నిర్ణయం మేరకు ఇందుకు సంబంధించిన సర్వే మండలం లో ఇప్పటికే 50 శాతం పూర్తి అయిందన్నారు. ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ మీటర్ నెంబర్ గృహిణి ఫోన్ నెంబర్ విద్యుత్ అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు.
గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం జాప్యం జరుగుతుందని ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మోతే గ్రామపంచాయతీ పరిధిలోని భట్టిప్ప గడ్డ తండా రోడ్డు నిర్మాణం ఎంతవరకు వచ్చిందని లింగంపేట జడ్పిటిసి సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి ఆర్ అండ్ బి ఏ ఈ రవితేజను ప్రశ్నించారు. దీంతో ఆయన 11 తండలకు రోడ్లు మంజూరు అయ్యాయని జాప్యం జరిగిన మాట వాస్తవమే అన్నారు.
లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల శిథిల వ్యవస్థకు చేరుకుందని మన ఊరు మనబడి కింద నిధులు మంజూరు అయిన నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారని జెడ్పిటిసి ప్రశ్నించగా టెండర్లు వేసిన ఎవరు ముందుకు రావడంలేదని మండలంలో అదే దుస్థితి ఉందని ఏ ఈ ఆయన సభలో వివరించారు. అలాగే వివిధ శాఖల అధికారులు శాఖ పరిధిలోని ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఆయా గ్రామపంచాయతీ ల్లో ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, ఎంపీడీఓ మల్లి ఖార్జున్ రెడ్డి, ఎంపీఓ ప్రభార చారి, నాయబ్ తహశీల్దార్ చంద్ర రాజేశ్వర్, విద్యాధికారి రామస్వామి, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్. ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఫీజు బకాయిలను విడుదల చేయాలి



మాట్లాడుతున్న పిడిఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి
పెండింగ్లో ఉన్న ఫీజు బకెట్ వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్ల అధ్యక్షులు సురేశ్ కోరారు. కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపి ఏవోకు వినతి పత్రం అందజేశారు. మూడేండ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు ప్రయివేటు విద్యాసంస్థలు సర్టిఫికేట్‌లు ఇచ్చే విషయంలో ఇబ్బందులకు గురి చేస్తుందని, కావున కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరారు. పరీక్షల సమయంలో ఫీజులు చెల్లించకపోతే హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉందని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.
అదే విధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాలు ఏండ్లుగా అద్దె భవనాలోల కొనసాగుతున్నాయని, కానీ మరుగుదొడ్లు, నీటి వసతి తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వ భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సరిచంద్.ముఖేష్, దినేష్,జిల్లా నాయకులు నవీన్,రోహిత్, అరవింద్ శ్రీనివాస్, బాబూలాల్, ప్రవీణ్, జైపాల్, అక్షయ్, శంకర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
మండలంలోని జాతీయ రహదారి161 జగనాథ్ పల్లి వద్ద ఎస్ఐ కొనారెడ్డి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ బుధవారం చేపట్టారు. వాహనదారులు జాతీయ రహదారిపై ప్రయాణం చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ నడుపుతూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. వాహన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్రవాహనంపై ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్లు తప్పక ధరించి జాతీయ రహదారి భద్రత నిమాయ నిబంధనలు పాటించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీసు సిబ్బందీలు పాల్గొన్నారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కామారెడ్డి
రైలుకింద దూకి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కామారెడ్డిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. రాజంపేట్ గ్రామానికి చెందిన సందీప్ (31) కిరణా షాప్‌లో పని చేస్తున్నాడు. కాగా మతిస్థితమితం సరిగా లేక రైలు కింద దూకి ఆత్మహత్యకు పాల్పడినట్టు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-భిక్కనూర్
ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, రోడ్డు దాటుతున్న సమయంలో వాహనాలను గమనించి దాటాలని ఎస్సై-2 రామచందర్ సూచించారు. బుధవారం భిక్కనూరు పట్టణంలోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధన గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంజయ్య, పాఠశాల కరస్పాండెంట్ రేణు కుమార్, ప్రధానోపాధ్యాయులు అశోక్ యాదవ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీపీల్లో పారిశుధ్య వారోత్సవాలు

నవతెలంగాణ-మద్నూర్
మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య వారోత్సవాలులో భాగంగా బుధవారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో జేసీబీ ద్వారా మురికి కాలువలు శుభ్రం చేయించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి డాక్టర్ బండివార్ విజయ్, పంచాయతీ సెక్రటరీ సందీప్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్, గలీబేవార్ శివాజీ గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ కులాల ఐక్యవేదిక నాయకుడికి సన్మానం

నవతెలంగాణ-బోధన్
బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన బోధన్ పట్టణ వాసి శివకుమార్‌ను బుధవారం జంగమా సమాజ్ ఆధ్వర్యంలో నాయకులు శివకుమార్ అప్పా, సిద్దలింగ్ అప్పా, అజయ్ కుమార్ అప్పా, నర్సింగ్ అప్పా పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. బీసీల జీవితకాల వాంఛ అయిన కులగణనకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. మేమెంతో మాకంత అనే నినాదాన్ని నిజం చేయడంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గొప్పదని తెలిపారు. అణగారిన వర్గాల ఆకాంక్షలు నెరవేరాలంటే జనాభా లెక్కలు తేలాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్ అమల్లోకి రావడం వల్ల పంచాయతీలు, మున్సిపాలిటీల్లో కొత్తగా 23,973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిథ్యం లభిస్తుందన్నారు. ప్రభుత్వం సివిల్ కన్స్ట్రక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శంకర్ అప్ప, దిలీప్ అప్ప, వివేక్ అప్ప, సూర్య కాంత్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గెలుపు పట్ల నాయకుల పూజలు

నవతెలంగాణ-మద్నూర్
జుక్కల్ ఎమ్మెల్యేగా తోట లక్ష్మీ కాంతారావు గెలువడంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాష్ట్ర ఐటీ సెల్ ఉపాధ్యక్షులు సాయి పటేల్, మహేశ్వర్ రెడ్డి సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్, సుధీర్ చోప్రా నియోజకవర్గ యువ నాయకులు, సచిన్ మద్నూర్ మండల యువ నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక ప్రాంతంలో గల ప్రసిద్ధిగాంచిన గానుగాపూర్ దత్త ఆలయాన్ని బుధవారం సందర్శించి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే గెలిస్తే ప్రత్యేక పూజలు చేస్తామని మొక్కుకున్నట్టు తెలిపారు.

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మను దహనం చేయనున్న నాయకులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్
బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ వ్యాఖ్యలపై దుమారం రేగింది. బాల్క సుమన్ వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉన్నాడని ఆరోపిస్తూ బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం బాల్క సుమన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ ఇష్టారీతిన మాట్లాడారని మండిపడ్డారు. కేటీఆర్‌కు బాల్క సుమన్ బానిస అని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్చను పక్కదారి పట్టించేందుకే రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ తో కేటీఆర్ అలాంటి వ్యాఖ్యలు చేయించారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఓడించినా బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాల్కసుమన్ వ్యాఖ్యలకు నిరసన సెగలు
పాతంగల్: మండల కేంద్రంలో బాల్కసుమన్ వ్యాఖ్యలకు, మండలం కాంగ్రెస్ కార్యకర్తలు నిషేదం వ్యక్తపరస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు పి.శంకర్, పులికంటి సాయిలు, ధనరాజ్, జి.రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత వారోత్సవాలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
మండలంలోని గ్రామాలలో గ్రామ పరిశుభ్రత వారోత్సవాలో బాగంగా వివిధ గ్రామాలలో మురికి కాలువలు శుభ్రం చేయడం రోడ్డుకు ఇరువైపులా మొలసిన పిచ్చి మొక్కలను తొలగించారు.

ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో యూనిక్ ఐడి ఉండాలి

నవతెలంగాణ-మద్నూర్
మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యాశాఖ కార్యాలయ అధికారులు రికార్డులను బుధవారం పరిశీలించారు. ఫిజికల్ వేరిఫికేషన్‌లో భాగంగా పరిశీలించినట్లు వివరించారు. విద్యార్థులకు యూనిక్ ఐడీ తప్పకుండా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. కాంప్లెక్స్ హెచ్ఎం రాజేందర్, సీఆర్పీలు జ్యోతి, మల్లికార్జున్, రవికాంత్ ఉన్నారు.

ఫిర్యాదుల రిజిస్టర్ తప్పనిసరిగా పెట్టాలి

- ఎంపీఓ ప్రవీణ్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

నవతెలంగాణ-భిక్కనూర్
ప్రతి గ్రామపంచాయతీలో ఫిర్యాదుల రిజిస్టర్ తప్పనిసరిగా పెట్టాలని ఎంపీఓ ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండలం లోని జంగంపల్లి గ్రామంలో డిపిఓ శ్రీనివాస రావు, డి ఎల్ పి ఓ సాయిబాబా పారిశుద్ధ పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య లేకుండా చూడాలని, బెల్ట్ షాపులు, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన


పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నవతెలంగాణ-జుక్కల్
మండలంలోని పలు గ్రామాలలో స్పెషల్ అధికారీ నవీన్ కూమార్ పలు పంటలను పరిశీలించారు. బుధవారం పడంపల్లి, పెద్ద గుల్లా, దోస్పల్లి, సన్ ఫ్లవర్ , మొక్క జొన్న లకు కాండంతొలుతు పురుగు, పొద్దు తిరుగుడులో స్టేమ్ కాంకర్ ఫంగస్, ఏర్పడి నట్టు గుర్తించారు. రైతులకు సస్య రక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం పైన రైతులకు క్షేత్ర స్థాయిలో పంట పరిశీలన చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు లక్ష్మెట్టి సంతోష్, గణపటేల్, సంభందిత గ్రామాల ఏఈవోలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన


మాట్లాడుతున్న ప్రొఫెసర్ చంద్రముఖర్జీ

నవతెలంగాణ-బిచ్కుంద
జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ఆదేశాల మేరకు బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ (అటానమస్) కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ అధ్యక్షతన ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నియంత్రణ పై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలపై ఆకర్షితులు కాకుండా తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని మంచి నడవడికతో బంగారు భవిష్యత్తులకు బాటలు వేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశం, కమిటీ మెంబర్లు, అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

పారిశుధ్య నిర్వణపై స్పెషల్ డ్రైవ్



నవతెలంగాణ-పిట్లం
పారిశుధ్య నిర్వహణపై గ్రామపంచాయతీలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారము మండల కేంద్రం పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఆయా పంచాయతీలలోని ఏ ఒక్క వార్డు, గల్లిలలో చెత్తాచెదారం నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ యాదగిరి, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మొదలైన శానిటేషన్ పనులు..
నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల పంచాయతీల పరిధిలో శానిటేషన్ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం శుభ్రపరచడం అదేవిధంగా గ్రామాల్లో మురికి కాలువల్లో పేరుకుపోయిన మురికిని స్పెషల్ అధికారులతో పాటు గ్రామస్తులు శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజదాస్, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రఘు, ఎంపీఓ శ్రీనివాస్‌తో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాఘమా స్నానాలకు మద్దికుంట ఆలయంలో ఏర్పాట్లు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలోని మద్దికుంటలో వెలసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి మాఘమా అమావాస్య సందర్భంగా భక్తులు మాఘమా స్నానాలకు ఆలయ పరిసరాల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ దగ్గర ఉండి ఏర్పాట్లను చేస్తూ, పర్యవేక్షిస్తుంది. స్నానాలు ఆచరించడానికి ఆలయానికి ఉమ్మడి జిల్లాతో పాటు కరీంనగర్, మెదక్ తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు పాల్గొననున్నారని, భక్తుల రవాణా సౌకర్యార్థం కామారెడ్డి నుండి ప్రత్యేక బస్సులు ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోజారి లచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు శిక్షణ



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ఈ. శంకర్, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు తాహెర్ పేర్కొన్నారు. రెంజల్, ఎడపల్లి, నవీపేట్, మండలాల ఉపాధ్యాయులకు మొదటి విడత విద్యాబోధనలో విద్యార్థుల్లో సృజనాత్మకత ఏ విధంగా ప్రోత్సహించాలి అనే అంశంపై శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. చిన్నారులకు చదువుతో పాటు, ఆటపాటలతో బోధన చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో సీఆర్పి గంగాధర్, మూడు మండలాలకు సంబంధించిన ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ- బాల్కొండ

మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో బుధవారం సఫాయి కార్మికుల ఆధ్వర్యంలో తాజా మాజీసర్పంచ్ వనజకు సన్మానించారు .ఐదు సంవత్సరాలు పూర్తి చేసినందుకు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. మాజీ సర్పంచ్ వనజ గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు సహకరించిన వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ సిబ్బందికి , ఫీల్డ్ అసిస్టెంట్ కు అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు మహిళ వివోలకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా ప్రజాసేవకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, మేదరి గంగాధర్, బద్దన్న, నర్సయ్య యాదయ్య పాల్గొన్నారు.

ఆలీసాగర్‌లో అభివృద్ధి పనులు పరిశీలన

నవతెలంగాణ-ఎడపల్లి

రూర్బన్ పథకంలో భాగంగా మండలంలోని అలిసాగర్ ఉద్యానవనంలో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. రూ.73 లక్షల నిధులతో ఉద్యానవనంలో చేపట్టిన లాన్ రోడ్లు రైలింగ్ వాటర్ ఫౌంటెన్ తదితర అభివృద్ధి పనులను వారు పరిశీలించారు ఈ సందర్భంగా రూర్బన్ విజిలెన్స్ అధికారి నారాయణ మాట్లాడుతూ.. సుమారు 50 లక్షల రూపాయల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, ఈ నిధుల ద్వారా ఉద్యానవనంలో పచ్చగడ్డి లాన్ రోడ్లు, రైలింగ్, వాటర్ ఫౌంటెన్ తదితర పనులను చేపట్టడం జరిగిందని అన్నారు పనుల నివేదికలను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. రెండు నెలల క్రితం మండలంలో కురిసిన భారీ గాలివానకు ఉద్యానవనంలో పెద్ద పెద్ద చెట్లు విరిగిపడిపోయి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిందని, ప్రస్తుతం కొంతమేర మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ అధికారి శ్రీనివాస్ రావు, టూరిస్ట్ ఏఈ సోహెల్, ఎంపీడీవో గోపాలకృష్ణ, ఏపీవో శ్రీవాణి, ఉద్యానవనం నిర్వాహకులు విట్టల్ గౌడ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ కలిసిన నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపాల్ చైర్మన్ పండిత్ వనిత పవన్ ను బుధవారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ఎం సంజీవ్, ప్రధాన కార్యదర్శి కె నరేందర్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా పూల బోకే తో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 104 యూనియన్ డైరీ, క్యాలెండర్‌ను అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామచందర్, రమేష్, రవికుమార్, అజ్మీర శ్రీను, గంగాధర్, హనుమాన్లు, దినేష్, అరుణ్, మహిళ ప్రతినిధులు పాల్గొన్నారు.

రమాబాయిది కీలక పాత్ర



రమాబాయి చిత్రపటంవద్ద నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అంబేద్కర్ సాధించిన ఎన్నో విజయాల్లో రమాబాయి కీలక పాత్ర పోషించారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అన్నారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతీమణి మాతా రమాబాయి అంబేద్కర్ 126వ జయంతిని ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బీఆర్ శివ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కు రమాబాయి అందించిన సహకారం ఈ దేశ భవిష్యత్తును మార్చింది అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి నక్క రాజేశ్వర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ సందీప్ కుమార్, మేరపాటి ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షులు పీసరి ప్రతాప్, జిల్లా కార్యదర్శి రాహుల్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బిఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-ఆర్మూర్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు జీవన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పెర్కిట్ లోని ఎంఆర్ గార్డెన్స్ లో నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు పట్టణ, ఆలూరు మండల అధ్యక్షులు పూజ నరేందర్, ఆలూరు శ్రీనివాస్ రెడ్డి బుధవారం తెలిపారు. మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీలు, ఎంపీపీ లు, సొసైటీ ఛైర్మెన్లు, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, వివిధ కార్యవర్గాల సభ్యులు, మండల, జిల్లా పార్టీ నాయకులు పాల్గొనే విజయవంతం చేయాలని కోరారు.

అథ్లెటిక్స్‌లో అర్గుల్ విద్యార్థులకు మెడల్స్



మెడల్స్ సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్‌లోని రాజరాం స్టేడియంలో బుధవారం డిస్టిక్ లెవెల్ అసోసియేషన్ అథ్లెటిక్స్‌లో అర్గుల్ విద్యార్థులకు నాలుగు మెడల్స్ సాధించినట్లు పిటి సుకన్య తెలిపారు. మండలంలోని అర్గుల్ గ్రామంలో చదువుతున్న విద్యార్థులు అండర్-12 పోటీల్లో రన్నింగ్, షాట్ పుట్‌లో ముగ్గురు విద్యార్థులు పాల్గొని నాలుగు మెడల్స్ సాధించినట్లు చెప్పారు. షాట్ పుట్‌లో ఫస్ట్ ప్రైజ్ ప్రణీత్ రాజ్ గోల్డ్ మెడల్ సాధించారని, 100 మీటర్ రన్నింగ్‌లో సెకండ్ ప్రైజ్ సిల్వర్ మెడల్ శశివర్ధన్ సాధించారని తెలియజేశారు. 100 మీటర్ రన్నింగ్‌లో థర్డ్ ప్రైజ్ కాంస్య మెడల్ రోహిత్ సాధించారని తెలిపారు. 200 మీటర్ల రన్నింగ్‌లో సెకండ్ ప్రైజ్ సిల్వర్ మెడల్ రోహిత్ సాధించారని అన్నారు. మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ సలహాదారును సన్మానించిన కోటపాటి



నవతెలంగాణ-ఆర్మూర్

సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రావు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడుగా నియమితులైన సందర్భంగా బుధవారం వారిని హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో కలిసి శాలువాతో సత్కరించినట్లు ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షులు కోటపాటి నరసింహం నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం లోని ఎల్‌పిజి డీలర్లు, గల్ఫ్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో వేణుగోపాల్ రావు చొరవ చూపాలని ఆశాభావం వ్యక్తంచేశారు. వీరి వెంట గల్ఫ్ కార్మిక గల్ఫ్ జేఏసి నాయకులు గంగుల మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

భవిత సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని దివ్యాంగులైన విద్యార్థుల కోసం భవిత సెంటర్ ను బుధవారం ప్రారంభించారు. ఐఈఆర్పీ మధు శేఖర్ మాట్లాడుతూ...దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్ లో ప్రతి బుధవారం ఫిజియోథెరపి నిర్వహించి పిల్లల యొక్క చలన సామర్థ్యాలు మెరుగుపరచడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ అరుణ,ఎంపీఓ శివ చరణ్,కాంప్లెక్స్ హెచ్.ఎం. కృష్ణాచారి, హెచ్.ఎం బాలయ్య, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-ఆర్మూర్

ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ ని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు మాట్లాడుతూ... సంక్షేమ వసతిగృహాలు, గురుకుల, కెజిబివి, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచామని ప్రకటించిన అవి అమలు కావడం లేదన్నారు. గత సంవత్సరకాలం నుంచి హాస్టల్స్ మెస్ బిల్లులు కూడా పెండింగ్ ఉన్నాయి. నాలుగేళ్ల నుండి సుమారు 7,792కోట్లు రూపాయల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయలేదని, హస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీల లేవని తెలిపారు. స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, పెంచిన మెస్ ఛార్జీలు తక్షణమే అమలు చేయాలని పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కెజిబివి, సంక్షేమ వసతిగృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని అన్నారు తెలిపారు. దుప్పట్లు, యూనిఫామ్స్, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు అందించాల నీ, రిపేర్లలో ఉన్న బాత్రూమ్, మరుగుదొడ్లు, కరెంటు మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. మహాలక్ష్మీ పథకంలో విద్యార్థులందరికి ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు జవహార్ సింగ్ ఉపాధ్యక్షులు అభిషేక్ నాయకురాలు సంధ్య, అక్షిత, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిద్దాల నాగరాజు

ముగిసిన కబడ్డీ ఎంపిక పోటీలు

- బాలికల విభాగంలో ప్రథమ టిటిడబ్ల్యూఆర్ఎస్ ఇందల్‌వాయి
- విన్నర్‌గా బాలుర జడ్పీహెచ్ఎస్ ఇందల్‌వాయి

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని చైతన్య నెహ్రూ యువజన సంఘం క్రీడా మైదానంలో నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-16 విభాగంలో కబడ్డీ బాల, బాలికల ఎంపిక పోటీలను నిర్వహించినట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్ అన్నారు. ఎంపికైన క్రీడాకారులను సూర్యాపేటలో జరిగే కబడ్డీ పోటీలకు పంపనున్నట్లు పేర్కొన్నారు. క్రీడల్లో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయి కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులను సన్మానించారు. భూస చంద్రశేఖర్ (రిటైర్డ్ వ్యాయమ ఉపాధ్యాయులు) జ్ఞాపకార్థం అండర్-16 విభాగంలో బాల, బాలికలకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విన్నర్‌గా బాలుర జడ్పీహెచ్ఎస్ ఇందల్‌వాయి, రన్నర్‌గా మైనార్టీ గురుకుల చందూర్ జట్లు నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. బాలికల విభాగంలో ప్రథమ టిటి డబ్ల్యూఆర్ఎస్ ఇందల్‌వాయి, ద్వితీయ జ్యోతి బాపులే బాల్కొండ జట్లు గెలుపొందినట్లు పేర్కొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు మోతే గంగారెడ్డి, టి.సాయన్న, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజయ్య పుష్పనాథ్, గోపీనాథ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్, పీడీ రాజ్ కుమార్, మల్లేష్ గౌడ్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన జట్టు క్రీడాకారులు

షార్ట్ టైం కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షార్ట్ టైం కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ చిరంజీవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, ఎంఎస్ ఆఫీస్, ఫార్మసీ అసిస్టెంట్, హాస్పిటాలిటీ అసిస్టెంట్, అకౌంట్ అండ్ ట్యాలీ, జూనియర్ ల్యాండ్ సర్వేయర్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు మార్చి 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 7989336007 నెంబర్ కు సంప్రదించాలని తెలిపార

దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలో దేశీ టెలిఫోన్ బీడీ కంపెనీలో దేశవ్యాప్త సమ్మె పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మోహన్ మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం కార్మికులను బానిసత్వంలోకి నెట్టే కార్మిక చట్టాల కోడ్లను రద్దుచేయాలని. కోస్టా చట్టంలో సవరణలు ఉపసంహరించుకోవాలని తెలిపారు. లేదంటే కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని అన్నారు. బీడీ వెల్ఫేర్ సెస్సు యాక్టు పునరుద్ధరించాలని, బీడీ కార్మికులకు నెలకు 26 రోజులు పని కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, లక్ష్మీ ప్రమీల గంగాధర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు మోక్షం



నవతెలంగాణ-నందిపేట్

గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో నవ తెలంగాణ ఈ నెల 5 న' దోమల బెడద నివారించడి' అనే వార్త రాసింది. మండలంలోని వెల్మల్ గ్రామంలో అంబెడ్కర్ సంఘం నాయకులు ఎంపివో కిరణ్ ,పంచాయతీ సెక్రటరీ రంజిత్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి గ్రామంలో విధి విధికి తిరుగుతూ దగ్గర ఉండి రాత్రి 12 అయ్యేవరకు పంచాయతీ సిబ్బందితో కలసి ఫాగింగ్ యంత్రంతో దోమల మందును పిచికారీ చేయించారు. వెంటనే స్పందించడంతో ప్రత్యేకాధికారుల పాలననా- మజాకానా.. అంటూ గ్రామ ప్రజలు వారిని పొగడ్తలతో ముంచెత్తారు.

దోమల మందును దగ్గర ఉండి పిచికారీ చేయి స్తున్నా ఎంపివో కిరణ్ , సెక్రటరీ రంజిత్

విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

పట్టణంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యం అప్రమత్తంగా ఉండాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ మండల కన్వీనర్ ఎం. నరసింహ అన్నారు. బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కిడ్నాపర్స్ బడి బయటి పిల్లలను, బడి పిల్లలను ఎత్తుకెళ్తున్న ఘటనలు చోటుచేసు కుంటున్నా యన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు తగు సూచనలు చెప్పాలని అన్నారు. కిడ్నాపర్స్ మారు వేషాల్లో వస్తున్నారన్నారు. పిల్లలను వారి తల్లిదండ్రులు వస్తేనే బయటికి పంపాలని అన్నారు. ఎవరైనా సైగలు చేసిన, చాకొలేట్ ఇస్తామని, కూల్ డ్రింక్స్ ఇస్తామని, ఐస్క్రీమ్‌లు ఇస్తామని పిలిస్తే వెళ్ళకూడదని విద్యార్థులను కోరారు. కార్యక్రమం లో కార్తీక్, మణి, కృష్ణ, మహేందర్ పాల్గొన్నారు.

పసుపు పంట దిగుబడి పరిశీలన

నవతెలంగాణ- బాల్కొండ

మండలంలోని వన్నెల్ బి గ్రామంలో బుధవారం పసుపు పంట కోత ప్రయోగాలను నిర్వహించి పసుపు పంట దిగుబడులను రాష్ట్ర ఆర్థిక గణాంక శాఖ ఉపగణాంకాధికారి కవిత పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా గణాంకాల అధికారి రతన్ అన్నపూర్ణ మండల గణాంకాల అధికారి గంగామోహన్ రెవెన్యూ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ నిజామాబాద్ జిల్లా కమిటీ (సిఐటియు) ఆధ్వర్యంలో నిజామాబాద్ డిఇఓకు బుధవారం సమ్మె నోటీసు బుధవారం అందజేశారు. సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రజాకార్మిక రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలు కార్మికులు, కర్షకులు హక్కులపై దాడి చేస్తుందన్నారు. పేదలకు ఉపయోగపడే స్కీములను ప్రైవేటీకరణ చేస్తోందన్నారు. 16న జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికు వంట బందు చేసి గ్రామీణ బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎండిఎం జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి ఎండిఎం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులను సస్పెండ్ చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ చైర్ పర్సన్ పండిట్ వినీత పవన్‌పై అవిశ్వాసం వీగిపోయిందని వెలువడిన ప్రకటన వెనుక కుట్ర దాగి ఉందని బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవి నరసింహ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు అన్నారు. పట్టణ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల రోజుల కింద మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానంలో 36 మందికి గాను 24 మందితో తీర్మానం నెగ్గిందన్నారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాత్రం ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఓటు నమోదు చేసుకోలేదని అన్నారు. కేవలం ఎమ్మెల్యే హెూదాలోనే హాజరైనట్లు తెలిపారు. అవిశ్వాసం వీగిపోయిందని ప్రిన్సిపాల్ సెక్రటరీ నుండి ప్రకటన రావడం హాస్యాస్పదమని అన్నారు. తక్షణమే అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు గంగాధర్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులను కలిసిన ఎమ్మెల్యే



మంత్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ- ఆర్మూర్

స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను బుధవారం కలిశారు. కేంద్రం గ్రామీణ ప్రాంతాల కోసం మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ పథకం ద్వారా నిధులు రాష్ట్రానికి ఇస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు తెలిపినట్టు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు కేంద్రం ఇచ్చిన వాటిని సరైన విధంగా ఉపయోగించడంల లేదని అన్నారు. కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, పయల్ శంకర్, పాల్వాయి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి సర్వేకు ప్రజలు సహకరించాలి

ఏఈ శ్రీరామ్ మూర్తి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా విద్యుత్ అధికారులు మండలంలో వినియోగదారుల ఇంటింటి సర్వే నిర్వహిస్తారని, సిబ్బందికి సహకరించాలని మండల విద్యుత్ అధికారి శ్రీరామ్ మూర్తి తెలిపారు. బుధవారం ఆయన ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో చేపట్టిన గృహ జ్యోతి సర్వేలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. గృహ జ్యోతి పథకానికి తమ సిబ్బంది ఇంటింటికి వచ్చి మీటర్ నంబర్, సదరు ఇంటి యజమాని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్ అందించి సహకరించాలని తెలిపారు. దీని ద్వారా విద్యుత్ వినియోగదారుల డేటా ఆన్లైన్ చేయడం సులభం అవుతుందని అన్నారు. బయటకు వెళ్ళవలసి వచ్చినప్పుడు తమ ఆధార్ నెంబర్, సెల్ నంబర్, రేషన్ కార్డు నంబర్ ఏదైనా చిన్న చీటిపై రాసి మీటరుపై అతికించాలని కోరారు. ఆయన వెంట ఏఈ గణేష్,సబ్ ఇంజినీర్,ఆయాగ్రామాల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఈ శ్రీరామ్‌మూర్తి

కేరీర్‌పై అవగాహన ఉండాలి

కార్పొరేట్ ఇనిస్టిట్యూషనల్ ట్రైనర్ కృష్ణ ప్రసాద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కెరీర్‌పై అవగాహన ఉండాలని కార్పొరేట్ ఇనిస్టిట్యూషనల్ ట్రైనర్ కష్ణ ప్రసాద్ అన్నారు. బ్లూ రెబ్బెన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్ ప్రోగ్రాం సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ పూర్తయిన తర్వత కెరీర్ పై శ్రద్ధ చూపిస్తున్నారని, విద్యార్థి దశలోనే కెరీర్ పై శ్రద్ధ వహించాలని అన్నారు. మంగళవారం ఫైనల్ ఇయర్ బీఎస్సీ విద్యార్థులకు, రెండోరోజు బీఎ, బీకాం కాంబినేషన్ కోర్స్ విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, క్రిటికల్ క్రియేటివిటీ థింకింగ్, పాజిటివ్ ఆటిట్యూడ్, లీడర్‌షిప్, కమ్యూనికేషన్ స్కిల్స్, టైం మేనేజ్మెంట్ మోటివేషన్, తదితర అంశాల్లో అవగాహన కల్పించినట్టు జిల్లా బ్రాంచ్ నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు నైపుణ్యాలు కలిగి ఉంటారని, దేశ విదేశాలలో స్థిరపడే అవకాశాలు బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ప్రోగ్రాం దోహదపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు సీఈఓ సంతోష్, కళాశాల యజమాన్యానికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు కళాశాలలో నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇంగ్లీష్ హెచ్వోడి స్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రైనర్ కృష్ణప్రసాద్

రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-ముప్కాల్

రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం అండగా ఉందని బీజేపీ కిషన్ ఖేత్ జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు లబ్ధిచేస్తున్న పథకాలపై వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ రెడ్డి, నర్సయ్య, గోపీనాథ్, కల్లు స్వామి, గంగాధర్, మజీత్, రమేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు..

స్కాలర్స్ హైస్కూల్‌లో కంటి పరీక్షలు



నవతెలంగాణ-నిజామాబాద్

సూర్య ఆరోగ్య సంస్థ నిజామాబాద్ వారి అధ్వర్యంలో స్కాలర్స్ హై స్కూల్ వారి సౌజన్యంతో స్కాలర్స్ హై స్కూల్, నిజామాబాద్‌లో విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్ష శిబిరం బుధవారం నిర్వహించారు. మొత్తం 284 మంది విద్యార్థులకు, వారి పేరెంట్స్‌కు ఆప్తలమిక్ శ్రీకాంత్ కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చుక్కల మందులను పంపిణీ చేశారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేస్తామని పాఠశాల కరస్పాండెంట్ కృష్ణవేణి వెల్లడించారు. సంస్థ సిఓఓ రాజేంద్ర కుమార్ విక్రమ్, ప్రశాంత్, వినోద్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణ వేణి, ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమల బెడద ఎక్కువయింది



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సిరికొండ

పంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామాల్లో దోమల బెడద ఎక్కువయిందని సిపిఐఎంఎల్(ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ అన్నారు. బుధవారం మండలం లోని రావుట్ల గ్రామంలో సిరికొండ తహసీల్దార్, రావుట్ల గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రవీందర్ రావ్ కు వినతి పత్రం అందజేశారు. దోమలవల్ల ప్రజలు రోగాల భారీన పడుతున్నారు అని అన్నారు.తలిపారు. కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు దామోదర్, బాబన్న, మండల నాయకులు భూమేష్, రమేష్, రావుట్ల గ్రామ కార్యదర్శి బాలకిషన్, నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

- గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు ప్రారంభం

భీమ్‌గల్ రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారులు బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. దీంతో వందశాతం పన్నుల వసూళ్లను కూడా లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారు. భీమ్‌గల్ మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో జరిగిన ప్రత్యేక పారిశుధ్య పనుల్లో పారిశుధ్య సిబ్బందితో స్పెషల్ ఆఫీసర్ జీ.రాములు, ఎంపీటీసీ చిన్నోళ్ల సుమలత రాజేశ్వర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ అర్చన, కారోబార్ విజయ్, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తాము సైతం అంటూ చీపుళ్ళు పట్టి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు.

గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

కమ్మర్‌పల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని బషీరాబాద్ గ్రామంలో ప్రత్యేక అధికారి మైలారం గంగాధర్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తోట జ్యోతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, విఓఏలు, ఏఎన్ఎమ్, ఆశ వర్కర్లు, మహిళ సంఘం సభ్యులు, రేషన్ డీలర్లు ముత్తెన్న, రవీందర్, యూత్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: గ్రామీణ ప్రాంతాలతో పాటు మండల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ అన్నారు. మండలంలోని మంగల్‌పహాడ్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి దగ్గరుండి పారిశుద్ధ కార్మికులతో రోడ్లను శుభ్రంచేయించి, పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేయించారు.

రెంజల్: మండలంలోని బాగేపల్లి, కునేపల్లి గ్రామాలలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పారిశుధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈనెల 7 నుంచి 14 వరకు గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత, రోడ్లను శుభ్రం చేయడం, మురికి కాలువలో మట్టిని తొలగించడం, తదితర పనులను చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జాజు శ్రీకాంత్, స్థానిక నాయకులు సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సుదర్శన్, సీఏ గంగామణి, ఆశ కార్యకర్త శివరంజని, కారోబార్ మహేష్ పాల్గొన్నారు.

మండలంలోని సాటాపూర్ గ్రామంలో మండల పంచాయతీ అధికారి గౌస్ మొయినుద్దీన్, కార్యదర్శి మహబూబ్ అలీల సమక్షంలో పారిశుధ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామాలలో ప్రత్యేక పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆయన పేర్కొన్నారు. మురికి కాలువలను శుభ్రపరచడం, రోడ్లను ఊర్చడం, లీకేజీలను మరమ్మత్తు చేయడం, తదితర పనులు చేపట్టాలన్నారు.

మాక్లూర్ : ప్రతి గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జెడ్పీ చైర్మన్ దాదాన్నగరి విఠల్ రావు తెలిపారు. మండల కేంద్రంలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని రోడ్లను శుభ్రపరచారు. చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి జయసుధ, ఎంపీడీఓ క్రాంతి, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి రాకేష్, పంచాయతీ సిబ్బంది, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని అర్గుల్, మునిపల్లి, లక్ష్మాపూర్, జక్రాన్ పల్లి, చింతలూరు, బ్రాహ్మణపల్లి, కొలిప్యాక్, కలిగోట్ తదితర గ్రామాల్లో ప్రత్యేక అధికారులు గ్రామస్థాయి అధికారుల ఆధ్వర్యంలో ప్రతి వీధిలోని శానిటేషన్ వర్క్ చేస్తూ మురికి కాలువలు తీయించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు ఇన్చార్జి ఎంపిడిఓ బ్రహ్మానందం తహసీల్దార్ కలీం ,ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి దేవిక, ఎంపీఓ యూసుఫ్ ఖాన్, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి: ఎంపీడీవో

వర్ని: గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని ఎంపీడీఓ బషీరొద్దీన్ అన్నారు. బుధవారం ప్రత్యేక అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి పంచాయతీ సిబ్బందికి సూచించారు. పారిశుధ్య ంతో పాటు ఇంకుడు గుంతలు, దోమల నివారణకు పిచికారి, శ్రమదానం కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈకార్యక్రమాలకు ఎవరు కూడా గైర్హాజరు కాకూడదని అన్నారు. పలు చోట్ల పారిశుధ్య పనులు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ యువత, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి: చెత్తను శుభ్రం చేస్తున్న దృశ్యం



రెంజల్‌లో...



మాక్లూర్‌లో... -



వర్నిలో...

గల్లంతైన జాలరి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ముప్కాల్

గత నాలుగు రోజుల క్రితం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలోని గోదావరి నది తీరాన (రెంజర్ల ఒడ్డు) వద్ద గళ్లయింతైన జాలరి ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన అనికేశ రమేష్ (46) మృతదేహం బుధవారం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలం వద్ద ఎస్ఐ భాస్కరా చారి ఆధ్వర్యంలో పంచనామా చేపట్టారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం తర్వాత కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది అక్తర్, ఉద్ధవ్, గంగపుత్ర సంఘం జిల్లా ప్రతినిధులు సొన్ పేట్ నారాయణ, సంఘ సభ్యులు రాజ్ గంగాధర్, శివ కుమార్, శ్రీనివాస్, రమణ, శ్రీకాంత్, శివ తదితరులు ఉన్నారు.

సార్వజనిక్ శ్మశాన వాటిక అభివృద్ధి పనులను ప్రారంభించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రగతి నగర్ దేవి థియేటర్ వద్ద గల తమ్మల్ల తోట శ్మశాన వాటిక అభివృద్ధి పనులను తిరిగి మొదలు పెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణకు కమిటీ సభ్యులు కలిసి బుధవారం వినతి పత్రం ఇచ్చారు. గత ప్రభుత్వం తమ్మల్ల తోట శ్మశాన వాటిక అభివృద్ధికి దాదాపు 4 కోట్ల రూపాయలతో ప్రణాళికలు చేసి పనులు కూడ మొదలు పెట్టి ఎన్నికల కోడ్ రావడంతో పనులను నిలిపి వేశారని కమిటీ అధ్యక్షులు నరాల సుధాకర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు నరాల సుధాకర్, పులి జైపాల్, కొయ్యాడ శంకర్, అరుణ్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-సదాశివనగర్

ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చెందాలని ఉద్దేశం కొద్ది డ్వాక్రా మహిళ ద్వారా గ్రామ సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేస్తూ వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలని ఐకెపి డిపార్ట్మెంట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా వ్యవసాయ అనుబంధంగా రైతులు వ్యవసాయం చూసుకుంటూ చేపల పెంపకాన్ని చూసుకోవడానికి సులభంగా ఉంటుందని ఉద్దేశ్యంతో కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. సదాశివ నగర్ మండలంలో ని మోడేగాం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని మహిళా సంఘాల ద్వారా ప్రారంభించినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో కొండల్ రెడ్డి, గాలి రెడ్డి రామస్వామి, ఇందుకుమార్ శేఖర్, వెంకటయ్య లాలు , తిర్మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయుడిపై డిఈఓ కార్యాలయంలో ఫిర్యాదు

నవతెలంగాణ-కామారెడ్డి

నాగిరెడ్డిపేట మండలంలోని లింగంపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు రియాజ్ పై బుధవారం జిల్లా డీఈవో కార్యాలయంలో గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యాయుడు తరగతి గదిలో నిద్రిస్తున్నాడని, విద్యార్థులే తమకు తాము విద్యను బోధించుకుంటున్నట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. అంతేకాకుండా ఉపాధ్యాయుడు గతంలో క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొనగా పోలీసులు అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉపాధ్యాయునిపై సరైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.

బాల్క సుమన్ తీరు మార్చుకో

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేయడంపై బుధవారం బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కుటుంబ పాలనపై నోరు విప్పకుండా, నేడు ప్రజాపాలనపై వస్తున్న స్పందన గమనించకుండా ఇష్టము వచ్చినట్లు ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని తెలంగాణ బిడ్డలు తరిమి తరిమి కొడతారని కాంగ్రెస్ నాయకులు జిల్లా డెలిగేట్ కొట్టం మనోహర్ పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర దేశాయ్, డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారికి సన్మానం

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని గ్రామ ప్రత్యేక అధికారిగా నియమితులైన తహసీల్దార్ ఎండి ముజీబ్‌కు బుధవారం ధన్నూర్ గ్రామంలో గ్రామస్తులు ఆ పాఠశాల ఉపాధ్యాయులు శాలువలతో ఘనంగా సన్మానించిరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి మండల తహసీల్దార్ ప్రత్యేక అధికారిగా నియమితులైనందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకట నర్సయ్య గ్రామ పాఠశాల హెచ్ఎం ప్రకాష్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'ఆకాంక్ష భోస్లే'కు ఘన స్వాగతం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ సాంకేతిక కళాశాలలో సిఎస్ఈ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కుమారి ఆకాంక్ష భోస్లే, ఇటీవల ఢిల్లీలో ఆర్డిసి - 2024లో భాగంగా బెస్ట్ క్యాడెట్ కేటగిరిలో వెండి పతకం సాధించినట్టు ప్రిన్సిపాల్ శ్రీరాంకుమార్, ఎన్సీసీ కెర్ టేకింగ్ ఆఫీసర్ కె. గోపాల్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో విద్యార్థిని ఆకాంక్ష భాస్లేకు ప్రిన్సిపాల్, కళాశాల బృందం సమక్షంలో ఘనంగా స్వాగతం పలుకుతూ సన్మానించారు.

16న సార్వత్రిక సమ్మె

నవతెలంగాణ-బోధన్

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియూ జిల్లా కోశాధికారి పోశెట్టి అన్నారు. బుధవారం బోధన్ మున్సిపల్ కార్మికులతో సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల పక్షాన ఉంటాను అని చెప్పి ఉద్యోగ భద్రతను కల్పిస్తాను, నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి పేద కుటుంబానికి రూ.15 లక్షలు పంచుతానని చెప్పి మోసం చేశారన్నారు. కానీ 9 సంవత్సరాల పరిపాలనలో పేదవాడికి ఏ సహాయం చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు జరుగుతున్న చెవిటి వారి ముందు శంఖం ఊపిన విధంగా ఉందని, మన హక్కులు చట్టాలని మనమే రక్షించుకోవాలన్నారు. 16న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చినట్లు పేర్కోన్నారు.

సైన్స్ దినోత్సవ పోటీలు



మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బుధవారం సైన్స్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని మండల స్థాయిలో ఉన్నటువంటి 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు పెయింటింగ్, పోయెట్రీ, సాంగ్స్, స్పీచ్ మొదలగు నాలుగు అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాములు నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచిన వారు జిల్లాస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం మండల నోడల్ అధికారి నాంపల్లి మల్లేశం మాట్లాడుతూ.. నాలుగు అంశాల్లో పోటీలు జరిగాయని దీనిలో సాంగ్స్ విభాగంలో డి.శ్వేత, స్పీచ్ విభాగంలో పి.అక్షర జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికలు సెలెక్ట్ అయ్యారని తెలిపారు. అదేవిధంగా పెయింటింగ్‌లో నవీన్ జి.ప.ఉ.ప బాలురు మద్నూర్, పోయెట్రీలో కే.గాయత్రి. మేనూర్ జిల్లాస్థాయిలో జరిగే పోటీలు అనగా 10-02-2024 శనివారం జిల్లా సైన్స్ కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు క్యాధారి.రాజేందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సృజనాత్మకథను పెంపొందించడానికి ఇలాంటి కర్యక్రమాలు దోహద పడుతాయన్నారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా పల్లెవారు మారుతి, బుజ్జయ్య బాలు, సురేష్, మంజీరా, సవిత, స్రవంతి, హన్మంతు, శివాజీ, విజయ్ వ్యవహరించారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి

పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజ కళాశాలలో "విద్యా రంగ సమస్యలు - కర్తవ్యాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశానికి పిడిఎస్‌యూ నగర అధ్యక్షులు ఎస్కే అషూర్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా వచ్చిన పిడిఎస్‌యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ సమాజాన్ని కూడా అర్థం చేసుకోవాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు. ప్రశ్నిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రశ్నిస్తేనే సమాజ మార్పు జరుగుతుందని, లేకపోతే నియంతృత్వం పెరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. ఇంగ్లీష్ హెచ్.ఓ.డి డాక్టర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రగతిశీలంగా ఆలోచించా లన్నారు. సమాజాన్ని చదవాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడు కోవడంలో విద్యార్థులే ముందుండాలని పిలుపునిచ్చారు. పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్ మాట్లాడుతూ... విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్, మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయా లని అన్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ గిరిరా జ్ కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నగర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

నవతెలంగాణ-నిజామాబాద్

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మెండోర మండలంలోని నెహ్రూనగర్ కాలనీ, సోన్‌పేట్ మెండోర గ్రామాల్లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ శ్రీనివాస్ పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించారు.ఈ సదర్భంగా ఉపాధిహామీ, పారిశుధ్య కార్మకులు, జేసిబి సహాయంతో పారిశుధ్య చర్యలు చేపట్టి గ్రామంలోని అన్ని రోడ్లను శుభ్రం చేయించి రోడ్లపైన గుంతలు పుడ్చివేసి ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతి రోడ్డు శుభ్రంగా ఉండేలా చూడాలని పారిశుధ్య కార్మికులకు, ఉపాధి హామీ కూలీలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సహాయకులు, ఉపాధిహామీ కార్మికులు, పంచాయతి కార్మికులు, ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు చేయిస్తున్న ప్రత్యేక అధికారులు

'మహాలక్ష్మి' దరఖాస్తుల్లో తప్పిదాలను సవరించేందుకు సర్వే

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజాపాలనలో భాగంగా మహాలక్ష్మి కింద ప్రజలు సమర్పించిన ధరఖాస్తులలో తప్పిదాలను సవరించేందుకు సర్వే బృందాలను నియమించామని, ఆ బృందాలు ఈ నెల 10 వరకు గ్రామాలలో పర్యటిస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందించాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో గత డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశిలించగా పలువురు సమగ్ర వివరాలను పేర్కొనలేనట్టు తెలిపారు. ప్రధానంగా దరఖాస్తులో గ్యాస్ ఏజెన్సీ పేరు, కన్స్యూమర్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను సరిగా పొందుపర్చలేదని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేసేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించిందని, ఈ యాప్ సహాయంతో వివరాలను సరి చేయనున్నట్టు తెలిపారు. తప్పిదాలను సరిచెయుటకు మండలాల పరిధిలో ఎంపీడీఓ లు, తహశీల్దార్ లు, మున్సిపల్ పట్టణాలలో మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారుల నేతృత్వంలో గ్రామ, మునిసిపల్ స్థాయిలో ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి నేటి నుండి (బుధవారం) ప్రతి బృందం రోజు కనీసం 30 దరఖాస్తులను పరిశీలించేలా ఆదేశించామని, ప్రజలు కూడా సర్వే బృందాలకు సహకరించవలసినదిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు సక్రమంగా ఉన్న వాటికి సంబంధించి వాటి ఆమోదం నిమిత్తం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని, సర్వే బృందాలు తమను సంప్రదించలేదని ఇతర దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

గ్రామస్తులకు ఫిల్టర్ వాటర్



- తాజా మాజీ సర్పంచ్ బాబురావు పటేల్

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని పెద్ద షక్కర్గ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాబురావు పటేల్ ఆ గ్రామ ప్రజల కోసం మంచినీటి అందించేందుకు ఫిల్టర్ వాటర్ సౌకర్యాన్ని కల్పించారు. గ్రామ ప్రజల సేవకే నా అంకితం అంటూ తాజా మాజీ సర్పంచ్ బాబురావు పటేల్ పేర్కొన్నారు. సర్పంచ్ కల్పించిన తాగునీటి సమస్య పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రజా ఉద్యమకారులపై

అనుచిత వ్యాఖ్యలు సరికాదు

నవతెలంగాణ-బోధన్

ప్రజా ఉద్యమకారులపై ఖమ్మం జిల్లా సీపీ సునీల్‌దత్ చేసిన వ్యాఖ్యలు సరికాదని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీ వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగ ఆయన మాట్లాడుతూ.. ఖమ్మంలో ప్రజాపంథా పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 5న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన చిన్నపాటి గోడవను బూచిగా చూపి ప్రజాపంథా పార్టీ నాయకులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్, మాజీ కార్యదర్శి సివై.పుల్లయ్యలతో పాటు ప్రజా సంఘాల నేతలు తిమ్మిడి హనుమంతరావు, అశోక్, గడ్డం లక్ష్మణ్, శ్రీను తదితరులపై ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ రౌడీషీటర్లు అంటూ సంభోదిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం, అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ బోధన్ డివిజన్ కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిరసన కార్యక్రమంలో ప్రజా పంథా పార్టీ నాయకులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, సిహెచ్ గంగయ్య, ఎస్.బాలయ్య, రాజు, శంకర్, శ్రీను, ఖాజా, పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, జిల్లా నాయకులు, బిపాషా బేగం, అనసూయ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేకున్నా.. కొనసాగుతున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీససుకోవాలి

- ఎంఈవో కార్యాలయాన్ని ముట్టడించిన విద్యార్థి సంఘాలు



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఓ ప్రయివేటు పాఠశాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ బుధవారం బోధన్ ఎంఈఓ కార్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని మాతృశ్రీ విద్యాసంస్థలు అనుమతి లేకుండా కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాల కొనసాగుతుందని ఆరోపించారు. ఆ పాఠశాలకు నాలుగు బ్రాంచ్ లు ఉంటే రెండు బ్రాంచ్ లకు మాత్రమే విద్యాశాఖ నుండి పర్మిషన్ ఉందని పేర్కొన్నారు. గత 15 రోజుల క్రితం ఎంఈఓకి వినతి పత్రం అందజేసిన ఇప్పటివరకు కనీసం విచారణ చేపట్టలేదన్నారు. దాంతో బుధవారం ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించినట్టు తెలిపారు. వెంటనే మాతృశ్రీ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాతృశ్రీ గోశాల రోడ్ లో గల ప్లే స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విగ్నేశ్, అనిల్, ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం, ఏఐఎస్ఎఫ్ బోధన్ డివిజన్ ఇంచార్జ్ అంజలి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సాయి, జిల్లా నాయకులు నవీన్ కృష్ణ, దినేష్ ,వంశీ, బోధన్ మండల నాయకులు కృష్ణవేణి, అఖిల, మహేష్ ,సురేష్, గణేష్, కార్తీక్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం నడిపిస్తున్నాం...

బోధన్ పట్టణంలోని మాతృశ్రీ విద్యాసంస్థలను నిబంధనల ప్రకారమే నడిపిస్తున్నామని విద్యాసంస్థల యాజమాన్యం దిగంబర్ రావ్ పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తమని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం అన్నిటికీ అనుమతులు ఉన్నాయని, నిబంధనల మేరకే పాఠశాలలను కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.